మువ్వన్నెల రెపరెపలు

- ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవం
- వాడవాడలో ఎగిరిన జాతీయ జెండా

78వ స్వాతంత్ర్య వేడుకలు జిల్లా అంతటా గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యా సంస్థల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లా కోర్టులో ప్రధాన న్యాయమూర్తి నాగరాజు, కలెక్టరేట్‌లో కలెక్టర్ నారాయణరెడ్డి జెండాలు ఎగురవేయగా మహాత్మాగాంధీ యూనివర్సిటీలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ అల్వాల రవి, డీఈఓ కార్యాలయంలో డీఈఓ భిక్షపతి, వివిధ పార్టీల కార్యాలయాల్లో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు జెండా ఆవిష్కరించారు.

నల్లగొండ కలెక్టరేట్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర, శ్రీనివాస్

నల్లగొండ జిల్లా కోర్టులో జెండాకు వందనం చేస్తున్న జిల్లా జడ్జి నాగరాజు

నల్లగొండ : మున్సిపల్ కార్యాలయంలో జెండాకు సెల్యూట్ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ రమేశ్, కౌన్సిలర్లు

నల్లగొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏఆర్ పోలీసుల గౌరవ వందనం

ఎంజీయూలో జెండాకు సెల్యూట్ చేస్తున్న ఇన్‌చార్జి రిజిస్ట్రార్, ఓఎస్‌డీ, వివిధ విభాగాల అధికారులు

నల్లగొండ బీఆర్ఎస్ కార్యాలయంలో జడ్పీ మాజీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డిని సన్మానించి జ్ఞాపిక అందిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్రకుమార్, చిరుమర్తి లింగయ్య, నల్లమోతు భాస్కర్‌రావు, కంచర్ల భూపాల్‌రెడ్డి

బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో..

రామగిరి : జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు , దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీందర్ కుమార్ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల పదవి విరమణ చేసి జడ్పీ మాజీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ తిప్పన విజయసింహారెడ్డి, బీఆర్ఎస్ మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలను సన్మానించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, నల్లమోతు భాస్కర్‌రావు, చిరుమర్తి లింగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చకిలం అనిల్‌కుమార్, నిరంజన్‌వలీ,మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ కటికం సత్తయ్యగౌడ్, మాజీ ఆర్వో మాలె శరణ్యారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పంకజ్ యాదవ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్, కౌన్సిలర్లు, పార్టీ ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం వేడుకల్లో పాల్గొన్న బ్రాంచ్ మేనేజర్ మహేందర్, ఎడిషన్ ఇన్‌చార్జి నరేందర్, బ్యూరోఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి, సిబ్బంది

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయంలో..

రామగిరి : నల్లగొండలోని చర్లపల్లి సమీపంలో గల 'నమస్తే తెలంగాణ'యూనిట్ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. ఎడిషన్ ఇన్‌చార్జి మడూరి నరేందర్ జాతీయ జెండా ఎగురవేశారు. బ్రాంచ్ మేనేజర్ తొవిటి మహేందర్, బ్యూరో ఇన్‌చార్జి మర్రి మహేందర్‌రెడ్డి, ఏడీవీటీ ఇన్‌చార్జి కైరంకొండ శివకుమార్, హెచ్ఓడీలు, సబ్‌ఎడిటర్లు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

నకిరేకల్ : మున్సిపల్ కార్యాలయంలో జాతీయ గీతాలాపన చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం, ఇన్‌చార్జి మున్సిపల్ చైర్‌పర్సన్ ఉమారాణి

మిర్యాలగూడ : బీఆర్ఎస్ కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న ఆర్డీఓ రవి

వంద అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణ

- పాల్గొన్న ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, వివేక్

మిర్యాలగూడ : మిర్యాలగూడ ఎన్ఎస్పీ క్యాంప్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన వంద అడుగుల ఎత్తులో జాతీయ పతాకాన్ని ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, మిర్యాలగూడ, చెన్నూరు ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, గడ్డం వివేక్, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో త్యాగధనులు ప్రాణాలర్పించి దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చారని అన్నారు. మిర్యాలగూడ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడ్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్‌రావు, డీఎస్పీ రాజశేఖర్‌రాజు, పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

వంద అడుగుల జాతీయ జెండా పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, వివేక్

నీలగిరి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో జెండా ఆవిష్కరణ చేసిన ప్రిన్సిపాల్ మారం నాగేందర్‌రెడ్డి

కట్టంగూర్ : కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న తాసీల్దార్ ప్రసాద్ , ప్రజాప్రతినిధులు, అధికారులు

చిట్యాల మున్సిపల్ కార్యాలయం వద్దకు జెండాకు వందనం చేస్తున్న చైర్మన్ వెంకట్‌రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు

శాలిగౌరారం: బీఆర్ఎస్ కార్యాలయం వద్ద జెండాకు వందనం చేస్తున్న ఆ పార్టీ మండలాధ్యక్షుడు వెంకన్నగౌడ్

కొండమల్లేపల్లి : ఎంపీడీఓ కార్యాలయం వేడుకల్లో పాల్గొన్న ఎంపీడీఓ రాంరెడ్డి , మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు

నల్లగొండ సిటీ : కనగల్‌లో కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న తాసీల్దార్ పద్మ

మునుగోడు : ఎంపీడీఓ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న ఎంపీడీఓ పూజ

చండూర్ ఆర్డీఓ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్నఆర్డీఓ సుబ్రహ్మణ్యం

హాలియా : ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఎగురేస్తున్న ఎంపీడీఓ సుజాత

గుర్రంపోడ్ :కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న ఎంపీడీఓ ఆండాలు, సిబ్బంది

నందికొండ మున్సిపాలిటీలో జెండాను ఎగరవేస్తున్న చైర్‌పర్సన్ తిరుమలకొండ అన్నపూర్ణ

నిడమనూరు : లిటిల్ ఏంజిల్స్ విద్యార్థినుల ప్రదర్శన

చిట్యాల : లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో వేడుకల్లో పాల్గొన్న యాజమాన్యం, విద్యార్థినులు, ఉపాధ్యాయులు

పాల ఉత్పత్తి దారుల సహకార సంఘానికి కంప్యూటర్, ప్రింటర్, ప్యాట్‌మిషన్ అందిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు ముద్దసాని కిరణ్‌రెడ్డి

మొగిలిపాక పాలకేంద్రానికి కంప్యూటర్ అందజేత

వలిగొండ, ఆగస్టు15 : మండలంలోని మొగిలిపాక గ్రామ పాల ఉత్పత్తి దారుల సహకార సంఘానికి మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ముద్దసాని కిరణ్‌రెడ్డి గురువారం కంప్యూటర్, ప్రింటర్, ప్యాట్ మిషన్, అందించారు. కార్యక్రమంలో భిక్షపతి, శంకరయ్య, నరసింహ, విష్ణుచారి, సురేందర్, సత్తయ్య, పాల సహకార సంఘం డైరెక్టర్లు పాల్గొన్నారు.

వేంకటేశ్వర ఆలయానికి మైక్‌సెట్ బహూకరణ


ఆలయానికి మైక్‌సెట్ బహూకరిస్తున్న దాతలు

బీబీనగర్, ఆగస్టు 15 : మండలంలోని రహీంఖాన్‌గూడెం గ్రామంలోని పద్మావతీ అలివేలు మంగ సమేత వేంకటేశ్వర స్వామి ఆలయానికి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు, బీబీనగర్ మాజీ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్ గురువారం మైక్ సెట్ అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పిట్ట అంజిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు నడివాడ వెంకట నర్సింహాచార్యులు, మాజీ సర్పంచ్ మంచాల రవికుమార్, మాజీ ఉప సర్పంచ్ రాపాక జంగయ్యయాదవ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రామారావుగౌడ్, భాషబోయిన జంగయ్య పాల్గొన్నారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు

యాదగిరిగుట్ట, ఆగస్టు 15: గుండాల మండలంలోని సుద్దాల గ్రామ ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు నెలకొల్పిన 'మై లైఫ్ మై విలేజ్' సంస్థ ఆధ్వర్యంలో పదో తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు గురువారం నగదు ప్రోత్సాహకాలను అందించారు. అనంతరం శాలు తాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గడ్డమీది పాండరి, పాఠశాల ఉపాధ్యాయులు లింగం, గూడ రాజభోసు, పూర్వ విద్యార్థులు అండెం శారద, మబ్బు మహేశ్, కళ్లెం ప్రవీణ్, న్యాలం మల్లేశ్, అనిత, వేణుగోపాల్‌రెడ్డి, అమర్ మహేందర్, మహేశ్ నరేశ్ పాల్గొన్నారు.

టేకులసోమారం పాఠశాలకు బెంచీల అందజేత

వలిగొండ, ఆగస్టు15: మండలంలోని టేకులసోమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన పీఎన్ఆర్ ఫౌండేషన్ వారు గురువారం రూ.1.50 లక్షల విలువైన డెస్క్ బెంచీలను అందించారు. అనంతరం 2023-24 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన రాచూరి కౌశిక్‌కు రూ.8 వేలు, నిమ్మల చంద్రికకు రూ.3500, ముగ్గు అనూషకు రూ.3500 చొప్పున అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చేగూరి భారతమ్మా గోపాల్, పనుమటి మమతానరేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గవర్నర్‌కు స్వామివారి ఆశీర్వచనం


గవర్నర్ దంపతులకు వేదాశీర్వచనం చేస్తున్న ప్రధానార్చకుడు నల్లన్‌థీగల్

యాదగిరిగుట్ట, ఆగస్టు 15 : పుట్టిన రోజు సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌కు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన ప్రధానార్చకుడు నల్లన్‌థీగల్ లక్ష్మీ నరసింహాచార్యులు ఆశీర్వచనం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్ దంపతులకు ప్రధానార్చక బృందం చతుర్వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించింది.

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

చెక్కులను అందిస్తున్న నాయకులు

రామన్నపేట, ఆగస్టు 15: మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన గుంటోజు ఆచారి, పజ్జూరి స్వప్న, పినికేసి అంజిరెడ్డికి ఎమ్మెల్యే వేముల వీరేశం సాయంతో సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అందించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఐటిపాముల పెద్దులు, నాయకులు తాళ్లపల్లి సత్తిరెడ్డి, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, శేఖర్, మిర్యాల నరేశ్, బుర్ర వెంకటేశం, భాస్కర్, నర్సింహ పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఫోరం నియోజకవర్గ కార్యదర్శిగా లక్ష్మీనారాయణ

భూదాన్‌పోచంపల్లి, ఆగస్టు 15 : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నియోజకవర్గ కార్యదర్శిగా భూదాన్‌పోచంపల్లికి చెందిన కొంక లక్ష్మీనారాయణను నియమించారు. ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి క్రిస్టఫర్, నియోజకవర్గ అధ్యక్షుడు జోగు అంజయ్య గురువారం లక్ష్మీనారాయణకు నియామకపత్రం అందించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యం

భువనగిరి అర్బన్, ఆగస్టు 15: భువనగిరి-పగిడిపల్లి రైల్వే స్టేషన్ మధ్య రైలు పట్టాల మధ్యలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని రైల్వే పోలీసులు గురువారం గుర్తించారు. మృతదేహాన్ని రైల్వే ట్రాక్ పెట్రోలింగ్ సిబ్బంది గుర్తించి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతుడి వయసు 40 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉంటుందని, మృతుడి శరీరంపై లేత ఆకుపచ్చ టీ షర్ట్, ఆకుపచ్చ ప్యాంట్, బ్లాక్ షూ ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ప్రయాణిస్తున్న రైలు నుంచి జారిపడి ఉండవచ్చని, మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం ఏరియా దవాఖాన మార్చురీకి తరలించినట్లు భువనగిరి రైల్వే ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్ జె.కృష్ణారావు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 9848222169, 8712568454 నంబర్లకు తెలుపాలని కోరారు.

ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి :ఎస్ఐ

ఆత్మకూరు(ఎం), ఆగస్టు15 :ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని ఎస్ఐ కృష్ణయ్య సూచించారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో మాతృదేవోభవ-పితృదేవోభవ స్వచ్ఛంద సంస్థ సహకారంతో గురువారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వంద మంది యువకులు రక్తదానం చేశారు. వారికి ధ్రువీకరణ పత్రాలు అందించి సన్మానించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సైదులు, మాజీ జడ్పీటీసీలు పూర్ణచందర్‌రాజు, నరేందర్‌గుప్తా నాయకులు నవీన్, నరేందర్, నాగరాజు, లక్ష్మణ్, రాంచందర్, ఉదయ్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్ఐ కృష్ణయ్య